క్లుప్తంగా

ఇద్దరిపై కేసు నమోదు

ఏర్పేడు: మండలంలోని మర్రిమందలో జరిగిన భూతగాదాలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి సోమవారం తెలిపారు. మర్రిమంద గ్రామానికి చెందిన ధనుంజయులురెడ్డిపై అదే గ్రామానికి చెందిన గిరిప్రసాద్‌రెడ్డి, శిల్పారెడ్డి దాడిచేసి గాయపరచినట్లు వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

డివిజన్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్



ఏర్పేడు: నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్(ఎన్‌హెచ్‌ఆర్సీ) శ్రీకాళహస్తి డివిజన్ అధ్యక్షుడిగా మండలంలోని మేర్లపాక ఎస్సీ కాలనీకి చెందిన మెరుం చంద్రశేఖర్ నియమితులయ్యారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో సోమవారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సంపత్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆయన చంద్రశేఖర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

రూ.12 లక్షలకు గ్రూప్ ఇన్సూరెన్స్ పెంపు

శ్రీకాళహస్తి: యూనియన్ కృషితోనే జీవిత బీమా ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను రూ.12 లక్షల వరకు పెరిగినట్టు శ్రీకాళహస్తి ఎల్‌ఐసీ ఏజెంట్ల కార్యదర్శి మేళాగరం సుబ్రహ్మణ్యంరెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద సోమవారం సత్యవేడు యూనియర్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. సన్నారెడ్డి నారాయణరెడ్డి, కేవీరెడ్డి, మఠం మణి, సుబ్రహ్మణ్యం, కూనాటి ఈశ్వర్, దగ్గోలు ఈశ్వర్‌రెడ్డి, కేవీ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు



స్వామివారిని దర్శించుకుంటున్న పవిత్రారెడ్డి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి) : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి తెలిపారు. ఆమె సోమవారం రౌతు సూరమాల పంచాయతీ వెంగమాంబపురంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, రామయ్య, రమేష్, చంద్రయ్యయాదవ్, వెంకటయ్య, నారాయణ, గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా జీవీఆర్ సర్వే



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరసింహారావు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 14 సచివాలయాల పరిధిలో వల్లంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ముమ్మరంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వే చేస్తున్నారని ఎంపీడీఓ నరసింహారావు తెలిపారు. సోమవారం ఆయన బుచ్చినాయుడుకండ్రిగలోని సచివాలయంలో సర్వేను పరిశీలించారు. ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం



కంటి పరీక్షలు పరిశీలిస్తున్న గున్నేరి కిషోర్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న బియ్యపు పవిత్రారెడ్డి



సత్యవేడు.. కాళమనాయుడుపేటలో కళ్లద్దాలు అందజేస్తున్న జెడ్పీటీసీ విజయలక్ష్మి

ఏర్పేడు: జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బండారుపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. వైద్య సిబ్బంది ప్రజల ఇంటి వద్దకే వచ్చి 7 రకాల వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం 270 మందికి మందులు, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేశారు. ఎంపీడీవో గిడ్డయ్య, జెడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపీపీ తిరుపతి జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ జీవిత, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, నాయకులు రామయ్య ఆచారి, దామోధరంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

శ్రీకాళహస్తి: ప్రజా ఆరోగ్యమే జగనన్న ధ్యేయమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి మండలం సుబ్బానాయుడుకండ్రిగ గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య పరీక్షలను పరిశీలించారు. రోగులకు మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, సర్పంచులు సుబ్బమ్మ, రేఖ, భక్త కంఠేశ్వరరెడ్డి, రామిరెడ్డి, ఎంపీటీసీ గోవిందరెడ్డి, వేణురెడ్డి, దామోదర్‌రెడ్డి, జయకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మురళి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'కు అనూహ్య స్పందన

వరదయ్యపాళెం: మండలంలోని పెద్ద పాండూరు సచివాలయ పరిధిలో పెద్ద పాండూరు హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో వైద్యులు సుమారు 711 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 64 మందికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ మునస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని, అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశంతో అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు పాల్గొన్నారు.

447 మందికి వైద్య పరీక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు సచివాలయంలో వైఎస్సార్ క్లినిక్ సెంటర్ వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో వైద్యులు సుమారు 447 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులు, తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు, వ్యాధులు కలిగిన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. వృద్ధులకు కంటి వైద్యులు కిషోర్ వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. పెద్ద చికిత్స అవసరమైన వారిని మెరుగైన ఆస్పత్రులకు డాక్టరు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహారావు, జేసీఎస్ కన్వీనరు భాస్కర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబరు జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి అన్నారు. సోమవారం కాళమనాయుడుపేట సచివాలయం పరిధిలో ×జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ గుణశేఖర్, ఎంపీడీఓ చంద్రశేఖర్ ఎంఈఓ కే.రవితో కలసి ఆమె వైద్య శిబిరంలో వసతులను పరిశీలించారు. అనంతరం 34 మందికి కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, సీహెచ్‌సీ వైద్యశాల కమిటీ మెంబరు గోవిందస్వామి, వ్యవసాయ సలహాసంఘం అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని వైఎసార్‌సీపీ మండలాధ్యక్షులు గవర్ల కృష్ణయ్య అన్నారు. మండలంలోని పవనివారికండ్రిగ గ్రామంలో ఎంపీడీఓ రామచంద్ర అధ్యక్షతన సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 750 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస యాదవ్, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవిరెడ్డి, తహసీల్దారు శ్రీదేవి, కార్యదర్శులు యువరాజ్, సారథి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న డాక్టర్ శివప్రియ



పెద్ద పాండూరులో శిబిరంలో పాల్గొన్న స్థానికులు



బుచ్చినాయుడుకండ్రిగ: కల్లివెట్టులో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి దివాకర్



సత్యవేడులో.. శిబిరంలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు



రోగులకు ఉచితంగా మందులను అందజేస్తున్న వైద్యసిబ్బంది



పవనివారికండ్రిగలో..

భగవద్గీత పఠనంపై ప్రచారం



కీళగరంలో భగవద్గీత గురించి ప్రచారం చేస్తున్న సభ్యులు

నారాయణవనం: మండలంలోని కీళగరం, వెత్తలతడుగు గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ, ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు నరసయ్య, భాస్కర్ మాట్లాడుతూ యోగ మార్గంలో ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను జయించడమే దసరా పండుగ ప్రాముఖ్యతగా గుర్తించాలన్నారు. నేటి మానవ జీవన శైలిని ప్రతిబింబించే భగవద్గీతను పారాయణం చేయడం దినచర్యగా అలవరచుకోవాలని సూచించారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన గీతా సారాంశంలో పురుషోత్తమ ప్రాప్తి యోగం 16, 17 శ్లోకాల ఆధారంగా శాస్త్రబద్ధంగా 'త్రైత సిద్ధాంత భగవద్గీత' రాయబడింది అన్నారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవాలన్నారు. కార్యక్రమాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞాన వేదిక పాదలకూరు, పలమనేరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలపై దృష్టి పెట్టండి



ఎస్ఐ ఓబయ్య

నాగలాపురం: ప్రస్తుతం స్కూళ్లు, కళాశాలలకు దసరా పండుగ సందర్భంగా సెలవులు ఇచ్చారని, తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. యువకులు దసరా సెలవులను సరదాగా గడపడానికి నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పండుగ ముసుగులో జూదాలకు పాల్పడవద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం లాంటివి చేయవద్దని హెచ్చరించారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా నాగలాపురం పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ద్విచక్ర వాహనాలను రోడ్లలో ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని వాహనదారులకు సూచించారు.

'మహిళలకు జగనన్న ఆస్తులు ఇచ్చాడు'



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- 14వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం



ప్రజలకు పథకాలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన అక్కచెల్లెమ్మలకు ఆస్తులు ఇచ్చాడని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం శ్రీకాళహస్తి పట్టణం 14వ వార్డులోని ఎంజీస్ట్రీట్, జెట్టిపాళెం, పిట్టలవారి సందు, నెహ్రూవీధి, ఓటేరుకాలువ వీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెండ్లి మండపం వద్ద ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి వారు ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌కాలనీలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, త్వరలోనే గృహ ప్రవేశాలు చేపడతామన్నారు. గతంలో జన్మభూమి కమిటీల సభ్యులు ఎంతో కొంత ఇస్తే కానీ పని చేయలేదన్నారు. నేడు వలంటీర్ తమ ఇంటికే వచ్చి పనులు చేస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. అనంతరం ఆయన చక్రేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. 13వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకుడు అట్ల పురుషోత్తం గౌడ్ ఇంట్లో సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనార్ధన్‌రావు పవార్, అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, ముత్యాల పార్ధసారథి, జయగోపాల్, మురళి, కంఠా ఉదయ్, చింతామణి పాండు, సురేష్, శేఖర్, స్వర్ణమూర్తి, పసల సుమతి, మ్యాగీ క్లారా, ప్రమీలమ్మ, సునీతాసింగ్, రుష్యేంద్రమణి, పద్మ, శ్యామల, షర్మిలా ఠాగూర్, దీపిక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహా విష్ణువుగా జ్ఞానప్రసూనాంబ అమ్మ



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మహావిష్ణువుగా దర్శనమిచ్చారు. బొమ్మలకొలువులో అమ్మవారు బ్రహ్మచారిణిగా, ఆలయంలో వెలసిన కనకదుర్గమ్మ, కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మను విశేషంగా అలంకరించారు. అనుబంధ ఆలయమైన ఏడుగంగ అమ్మవారు బ్రహ్మచారిణిగా, ముత్యాలమ్మను అర్ధనారీశ్వరుడిగా అలంకరించారు. బాజరువీధిలో కన్యకాపరమేశ్వరి తిరువారూరు కమలాంబికదేవిగా, పానగల్ గంగమ్మ కామాక్షిగా, భాస్కరపేటలో చాముండేశ్వరి భవానిదేవిగా, తెట్టువద్ద నల్లగంగమ్మ బాలా త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు.

పార్వతీదేవిగా అవనాక్షమ్మ



నారాయణవనం: టీటీడీ అనుబంధ ఆలయంలోని అమ్మవారు అవనాక్షమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. టీటీడీ స్థానిక ఆలయాల ఏఈఓ పార్ధసారథి, సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కైలాసనాథకోనలోని కామాక్షాంబిక సమేత కైలాసనాథస్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులను కటాక్షించారు. పుత్తూరులోని ఉషా క్యాటరింగ్ యాజమాన్యం సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు.

బాలాత్రిపుర సుందరిగా యల్లమ్మ



విజయలక్ష్మి అలంకరణలో వేదవల్లి తాయారు



సత్యవేడులో.. గాయత్రీదేవిగా సర్వమంగాళాదేవి



అంజిమేడులో విశేషాలంకరణలో గంగమ్మ దేవి

ఏర్పేడు: శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం మేర్లపాక యల్లమ్మ దేవి బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అంజిమేడు గంగమ్మ, గుడిమల్లం ఆనందవల్లీ దేవి, చిందేపల్లిలో పార్వతీ సమేత సిద్దేశ్వర స్వామి, కొబాక పోలినాంచారమ్మ, ఏర్పేడు నాగాలమ్మ, పాతవీరాపురం చెంగాళమ్మ, మూలకండ్రిగ ఓసూరమ్మ, మర్రిమంద మాతా సేవాశ్రమంలో లక్ష్మీదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

కామాక్షి అలంకరణలో మరగదాంబిక

నాగలాపురం: శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మరగదాంబిక అమ్మవారు శ్రీ కామాక్షి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా చెన్నైకి చెందిన శ్రీ భారతి ఉభయదాతగా వ్యవహరించారు. అలాగే శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో అమ్మవారు విజయలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో పల్లికొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి (బాలాజి రెడ్డి), పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, వేదనారాయణస్వామి ఆలయ ఏఈఓ పార్ధసారథి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: స్థానిక వీరభద్రస్వామి ఆలయంలో సర్వమంగళాదేవి అమ్మవారిని పండ్లతో అలంకరించగా గాయత్రీదేవిగా భక్తులను కటాక్షించారు. ఆలయ ధర్మకర్త రవికుమార్ దేవర్, పూజారి మల్లికార్జున భక్తులకు అమ్మవారి కుంకుమ, ప్రసాదాలుఅందజేశారు.



మేర్లపాకలో బాలా త్రిపుర సుందరి దేవిగా యల్లమ్మ



చిందేపల్లిలో విశేషాలంకరణలో పార్వతీ దేవి



మర్రిమంద లక్ష్మీదేవి



కామాక్షి అలంకరణలో మరకదాంబిక అమ్మవారు

పేద విద్యార్థినికి రూ.50 వేల సాయం



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్నన్న గున్నేరి కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: ఓ పేద విద్యార్థిని ఉన్నత చదువు కోసం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి సోమవారం రూ.50 వేల సాయం అందించారు. ఏర్పేడుకు చెందిన ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కన్వీనర్ గుండ్లపల్లి రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె అను తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. చదువుకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో విద్యార్థిని ఇటీవల ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని కలిసి ఆర్థిక సహాయం అందించాలని కోరింది. స్పందించిన ఎమ్మెల్యే రూ.50 వేలు చెక్కును సోమవారం శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయంలో గున్నేరి కిషోర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. జెడ్పీటీసీ తిరుమలయ్య, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు మునిరత్నం నాయుడు, రామయ్య ఆచారి, రాంబత్తియ్య, దామోధరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



ఆటో కార్మికులతో మాట్లాడుతున్న డీఎస్పీ భీమారావు

శ్రీకాళహస్తి: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీకాళహస్తి డీఎస్పీ భీమారావు తెలిపారు. ఆయన సోమవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సేవాభావంతో వ్యవహరించాలని తెలిపారు. భక్తులు, ప్రయాణికుల పట్ల మర్యాదగా మెలగాలన్నారు. గర్భిణులు, ఆపదలో ఉన్న వారు తారసపడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు కానీ, ఆస్పత్రికి కాని తరలించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై తమకు సమాచారం అందించాలని తెలిపారు. సీఐ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఆర్టీవో ద్వారా లైసెన్స్ ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్‌బాబు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.